జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :312 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 01 ఆగష్టు 2025






## రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

2లో..

- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం
- పరామర్శించ డానికి వస్తే తప్పేంటి
- ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు
- ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు
- జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ
- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ
- మిడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు.



## 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

**ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం**

**అధికారులతో సమీక్షించన చంద్రబాబు**

అమరావతి: రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది.



2లో..

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము.

## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు



2లో..

- వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది
- ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్÷-కు మెయిల్
- మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు
- రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం
- రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు
- మిడియాతో మంత్రి నారా లోకేశ్

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

**ప్రభుత్వానికి నోటీసులు జారీ**




2లో..

## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

న్యూఢిల్లీ: పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు.



## చవకబారు వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి జగన్ పరామర్శ సిగ్గుచేటు: మంత్రి అనిత



అమరావతి: జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. "వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పుపట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారు. రాజకీయంగా ప్రశాంతిరెడ్డిని ఎదుర్కోలేక చవకబారు వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి జగన్ పరామర్శ సిగ్గుచేటు. ఆస్తి పంపకాల విషయంలో తల్లీచెల్లిపై కోర్టులో గెలిచానని వీరంగం చేసే వ్యక్తిని జగన్‌లోనే చూశా. జగన్ చేసేది పరామర్శలా? బల ప్రదర్శనలా? పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేస్తే పోలీసులు అనుమతులు ఇవ్వాలా? సాక్షి టీవీలో జగన్ నెల్లూరు పర్యటనలో ఫేక్ విజువల్స్ ప్రసారం చేశారు. లేని జనాల్ని చూపించటానికి బంగారుపాళ్యం విజువల్స్‌ను నెల్లూరు పర్యటనగా చూపించారు. విశ్వసనీయత, పత్రికా విలువల గురించి గొప్పగా లెక్చర్లు ఇచ్చిన భారతీరెడ్డి ఈ ఫేక్ వీడియోలపై ఏం సమాధానం చెప్తారు?" అని మంత్రి అని ప్రశ్నించారు.

ఉదయం న్యూస్
Postal Licence No. LKNU/3-52(I) 2018 - 2020
ఎడిటర్ : సి. శేఖర్ యం

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

**సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న**

హైదరాబాద్: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.
ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ

హైదరాబాద్: సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

హైదరాబాద్: కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల
బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## టోల్ భారం నుంచి ఉపశమనం.. యూపీఐ రూల్స్.. ఆగస్టులో వచ్చే మార్పులివే!

ఇంటర్నెట్ డెస్క్: ప్రతి నెల మాదిరిగానే ఆగస్టులోనూ ఆర్థిక అంశాల పరంగా కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఫాస్టాగ్ వార్షిక పాస్ రూపంలో ఈ నెల నుంచే యూజర్లకు టోల్ ఛార్జీల భారం తప్పనుంది. వీటితో పాటు యూపీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు రూల్స్, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ భేటీ వంటి మరికొన్ని అంశాలు కూడా ఉన్నాయి. బ్యాంకులకు కూడా 10 రోజులు సెలవులు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం..
ఫాస్టాగ్ పాస్‌ఆగస్టు 15 నుంచి ప్రైవేటు వాహనదారులకు ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్రం గతంలో ప్రకటించింది. రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదిలో 200 ట్రిప్పులు వరకు ఇది చెల్లుబాటు అవుతుంది. అంటే ఒక్కో టోల్ బూత్ వద్ద సగటున చెల్లించేది రూ.15 మాత్రమే.
యూపీఐ రూల్స్‌ఆగస్టు 1 నుంచి యూపీఐ బ్యాలెన్స్ తనిఖీ రోజులో గరిష్ఠంగా 50 సార్లు మాత్రమే అనుమతిస్తారు. అయితే ఒక్కో యాప్‌లో 50 సార్లు చొప్పున వాడుకునే వెసులుబాటు ఉంది. అలాగే ఆటో పే లావాదేవీలు పీక్ అవర్స్‌లో (10%ఖఎ- 1జూఎబీ 5జూఎ- 9.30 జూఎ% మధ్య) నిర్వహించడానికి వీల్లేదు. ట్రాన్సాక్షన్ స్టేటస్ చెక్ రోజులో మూడుసార్లకు మాత్రమే పరిమితం. పైగా ఒక్కో స్టేటస్ చెక్‌కు 90 సెకన్ల వ్యవధి ఉండాలి. ఇవేవీ పెద్దగా యూజర్‌పై ప్రభావం చూపించేవి కావు.
ఎస్‌బీఐ కార్డ్ రూల్స్‌కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులపై ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ప్రయోజనాన్ని ఆగస్టు 11 నుంచి తొలగించనున్నట్లు ఎస్‌బీఐ కార్డు ప్రకటించింది. ఎలైట్, ప్రీమియం, ప్లాటినమ్ వంటి క్రెడిట్ కార్డులు వాడుతున్న వారిపై ఈ ప్రభావం పడుతుంది. మరిన్ని వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్ సందర్శించండి.
మళ్లీ ఊరట?ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ ఆగస్టు 4-6 తేదీల్లో భేటీ కానుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటులో కోత విధించిన రిజర్వ్ బ్యాంక్.. మరోసారి రేట్లు తగ్గిస్తే రుణాలు తీసుకున్న వారికి భారీ ఊరట అనే చెప్పాలి.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం



**న్యూఢిల్లీ:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.
కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.



## పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పు.. మంచి పరిణామం: రామచందర్‌రావు



హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందిం చారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు.
కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

## తీర్పును స్వాగతించిన కెటిఆర్

**3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య**



హైదరాబాద్: 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ
ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం తీర్పును గౌరవిస్తాం: ఆది శ్రీనివాస్



తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. న్యాయస్థానాలు అంటే తమకు గౌరవం ఉందని సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. "రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న BRS ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అనేక మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలను పార్టీలో చేర్చుకుంది. ఆ పార్టీ విధానాలు నచ్చక బయటకు వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేసి ప్రభుత్వం కూలిపోతుందని పగటి కలలు కన్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉంటుందని తెలిసినా BRS నాయకులు నానా యాగి చేశారు" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు



నెల్లూరు:రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమిషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమిషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్
ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని..
పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కోస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

# యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి నోగేలి చంద్రకళ అప్పన్న నియామకం పట్ల హర్షం

/అరకులోయ ఉదయం న్యూస్/



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ చెందిన నోగేలి చంద్రకళ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు నియోజకవర్గ స్థాయి నుంచి యువజన రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా నియామకం పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు చంద్రకళ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కార్యకర్త నుంచి అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం చాలా.అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన హామీలు, నిరుద్యోగ, పరిశ్రమలు ఏర్పాటుకై సమాజంలో పలు సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషకరమని తెలిపారు. . ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సోనియాగాంధీ రాహుల్ గాంధీ కేసి .వేణుగోపాల్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ జిపి ఆర్ ఎస్ యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేచారు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయటానికి కార్యకర్తలతో సమిష్టిగా పనిచేస్తామని అన్నారు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీజీ తో పాదయాత్ర చేయడం సంతోషకరమని తెలిపారు.

# ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు అమలు చేస్తారా

అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

/అరకులోయ ఉదయం న్యూస్/



ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు అమలు చేస్తారా అని ప్రశ్నించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కించుమండ పంచాయితీ కోసోంగూడ గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ సందర్భంగా క్యూర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. సంపద సృష్టించి పథకాలు ఇస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు ఇస్తారా! మీరు సృష్టించిన సంపద ఎక్కడ అని ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులకు సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గుజ్జెల విజయ మండల ఎంపీపీ బాకా ఈశ్వరి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురామ్ వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు పోతంగి సర్పంచ్ వెంకటరావు పోతంగి వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు , మండల పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి మండల కార్యదర్శి శంకర్ మండల వైసీపీ నాయకులు విజయదశమి , చిరంజీవి హరి బారికి రాము నాయుడు హెచ్ బి దేముడు భవిత మహదేవ్ కృష్ణ కోసోంగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ప్రచారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఉదయం న్యూస్, జూలై 31 :



వినుకొండ పట్టణం లోని 20 వార్డు కుమ్మరి బజార్ లో 'సుపరిపాలన తొలి అడుగు' ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్వయంగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరు గురించి వివరించారు. ముఖ్యంగా సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకలవ్య స్కూలు భూములు ఇచ్చిన గిరిజనులను ఉద్యోగాలు కల్పించాలి

## మజ్జివలస ఏకలవ్య స్కూలుఎదుట నిరసన

## ఆదివాసి గిరిజన సంఘం కిల్లో సురేంద్ర పొద్దు బాలదేవ్ డిమాండ్

అరకులోయ ఉదయం న్యూస్/

అరకులోయ మండలం బొండం పంచాయతీ మజ్జివలస గిరిజనుల 18 ఎకరాల భూములను 2018,19 సంవత్సరంలో మజ్జివల్స గ్రామంలో ఏకలవ్య స్కూలు నిర్మాణానికి 16 మంది గిరిజనుల భూములను ఏకలవ్య స్కూలులో ఉద్యోగాలు కల్పిస్తామని రూపాయి పరిహారం చెల్లించకుండా భూములు సేకరించి ఆరు ఏళ్ళు గడిచిన రూపాయి పరిహారం లేదు ఉపాధి చూపకుండా ఐటిడిఎ మోసగించినట్లు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన లికార్యదర్శి కిల్లోసురేంద్ర బాల్ దేవ్ విమర్శించారు
2013 భూ సేకరణక చట్టప్రకారం పరిహారం ఇవాల్సీ ఉండగ మాయ మాటలు చెప్పి 16 మంది గిరిజనులకు తీవ్రంగా అన్యాయం చేశారని తక్షణమే మజ్జివలస గిరిజనులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం అందించి ఏకలవ్య స్కూల్లో 16 కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్ల కార్యదర్శి పీ.బలదేవ్గిరిజన సంఘం అరకులోయ మండలకార్యదర్శి జి.బుజ్జిబాబు మండల ఉపాధ్యక్షులు కె.రామారావు మజ్జివల్స పీసా కమిటి కార్యదర్శి కె.అప్పన్న గ్రామస్తులు గొల్లూరి పరశురాం,కొర్రనాగమని,తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖ గుప్తా ని కలిసిన ఆర్య వైశ్య సంఘం ప్రతినిధి

ఆర్య వైశ్య యువజన సంఘం రాజకీయ విభాగం ప్రతినిధి జయంతి రవితేజ

పత్తికొండ నూర్: (ఉదయం




ఢిల్లీలో ఇటీవల జరిగిన సత్కార కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య యువజన సంఘం రాజకీయ విభాగం ప్రతినిధి జయంతి రవితేజ కు ఢిల్లీలో గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సంఘం అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవల విషయాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, అన్ని విధాలా సంఘానికి తోడ్పాటుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ఆర్య వైశ్య సమాజం పరంగా గౌరవకరమైన ఘట్టంగా నిలిచింది.

# భార్యను చంపిన భర్తకు మర్డర్... హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష

జీవిత ఖైదు 2,000 రూపాయల జరిమానా?

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

పోలీస్ స్టేషన్ చిన్నకోదూర్నేరస్తుని వివరాలు:గంగసాని శ్రీనివాస్ రెడ్డి గ్రామం విఠలాపూర్, మండలం చిన్నకోదూరు, జిల్లా సిద్దిపేట.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, కేసు యొక్కవివరాలు తెలుపుతూ.. ఫిర్యాది గట్టు వీరేష్ రెడ్డి నివాసం రాయచూర్, రాష్ట్రం కర్ణాటక.తన చెల్లెలు ఇందిరా ను పై నేరస్తునికి కట్న కానుకలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించినారు. కొన్ని రోజులు సంసారం సాఫీగానే సాగింది తర్వాత భర్త అత్తమామలు ఆడపడుచులు అదనపు కట్నం తీసుకొని రమ్మని మానసికంగా శారీరకంగా హింసించినారు. 9-04-2019 ఇందిరా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పదివేల రూపాయలు అదనపు కట్నం కావాలని లేకుంటే బంగారం గుంజుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపినది. 10-04-2019 ఇందిరా చనిపోయిందని ఫోను రాగానే ఫిర్యాది తన కుటుంబ సభ్యులు కలసి విఠలాపూర్ కు వచ్చి చూడగా ఫిర్యాదు చెల్లెలు ఇందిరా చనిపోయి ఉన్నది ఇందిరా మృతదేహాన్ని చూసిన తర్వాత పై నేరస్తుడు గొంతు పిసికి తన చెల్లెలు ఇందిరాను చంపినాడని ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ అశోక్, కేసు నమోదు చేసినాడు, అప్పటి రూరల్ సీఐ వెంకట్ రామయ్య కేసు పరిశోధన ప్రారంభించి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ఆరోజు నుండి సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. సాయి రమాదేవి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన అందున పై నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష, జీవిత ఖైదు, మరియు 2,000 రూపాయల జరిమాన. విధించారు. నేరస్తునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి తన వాదనలు వినిపించారు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కీలక పాత్ర పోషించారు. సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్నకోదూర్ ఎస్ఐ బాలకృష్ణ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సాక్షులు కోర్టులో సాక్ష్యం చెప్పే సమయంలో మోటివేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ను, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్న కోదూర్ ఎస్ఐ బాలకృష్ణ, చిన్నకోదూర్ ఎస్ఐ సైఫ్ అలీ లను అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.




# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిలి

బద్వేలు ఉదయం ప్రతినిధి




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1 తేదీన జమ్మలమడుగు మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా.. గూడెం చెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

షెడ్యూల్:

శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్పోర్ట్ కు 10:55 గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00గం లకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45 గంటలకు చేరుకుంటారు. 11.55గం లకు హెలిక్యాప్టరులో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనీ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆయనకు అక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25గం లకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50గం లకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2 గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30కిబయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40 కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలిక్యాప్టరులో బయల్దేరి 3.55 గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటాను. అక్కడ ఓబెరాయ్ హెూటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హెూల్డర్స్, ప్రాజెక్టు దెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# నమ్మించి నిట్ట నిలువున ముంచారు

**ఒక సిపిఎం నాయకుడు మరికొందరు అత్యంత దగ్గరి బంధువులు**

**మరికొందరు నమ్మ కస్తులు**

**నమ్మి 40 పైగా బద్వేల్ పట్టణం చుట్టుపక్కల ఇంటి పట్టాలు కొనుగోలు చేసిన మహిళ**

**వాటిలో చాలా వరకు నకిలీ పట్టాలు**

**ఒక రెవిన్యూ గ్రామ నౌకరు సైతం వీటిలో భాగస్వామ్యం**

**పోలీసులు అరెస్టు చేసిన నకిలీ ఇంటి పట్టాల**

**ముఠాలో ఎవరి భాగస్వామ్యం ఎంతనో అందరికీ బాగా తెలుసు?**

బద్వేలు ఉదయం ప్రతినిధి





బద్వేల్ పట్టణానికి సమీపంలో ఉన్న ఒక గ్రామానికి చెందిన మహిళను కొందరు వ్యక్తులు దారుణంగా మోసం చేశారు ఇందులో ఒక సిపిఎం నాయకుడు మరికొందరు దగ్గరి బంధువులు రెవెన్యూ గ్రామ నౌకరు ఒకరు ఉన్నారు ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది ఒక విధంగా చెప్పాలంటే అ మహిళను నిట్టనిలు వున మోసం చేశారు రాజకీయ పార్టీలను అడ్డు పెట్టుకొని నాయకుల ముసుగులో ఈ తతగం నడిపారు వారు చేస్తున్నది పక్కా మోసమని తెలియక మహిళా కొన్ని లక్షల రూపాయలు పోగొట్టుకున్నారు బద్వేలు పట్టణంలో గతంలో ఇంటి స్థలాలకు ఎక్కడ లేని విధంగా విలువ ఉండేది సెంటు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు విలువ పలికేది ఆ సమయంలోనే కొందరు నాయకులు నకిలీ పట్టాలతో రంగంలోకి దిగారు నకిలీ పట్టాలను ఒరిజినల్ పట్టాలుగా నమ్మిఎంచ్చి లక్షల రూపాయలకు అమ్ముకున్నారు వారి వలలో సదరు మహిళ కూడా చిక్కుకుంది ఆమెకు ఎన్నో మాయమాటలు చెప్పి ఇంటి స్థలాలు కొనిపించారు ఇందుకోసం కొన్ని లక్షల రూపాయలు ఆమె నుండి తీసుకున్నారు ఇక ఒక రెవిన్యూ గ్రామ నౌకరు ఒకరు తనది కాని స్థలములో ఇంటి నిర్మాణం చేస్తుండగా ఆ మహిళ అడ్డుకుంది ఈ విషయం పోలీసుల

**వద్దకు చేరడంతో ఆ గ్రామ నౌకర్ తన తప్పు**

ఒప్పుకొన్నాడు ఆతను చేసిన నిర్మాణం వరకు ఆ మహిళ అమౌంట్ ఇచ్చి ఆ తరువాత తాను నిర్మాణం చేశారు నిర్మాణం చివరి దశకు వచ్చిన తరువాత ఆ గ్రామ నౌకర్ నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చి వేశాడు ఇలా ఆ మహిళ మరోసారి నష్టపోయింది ఆ మహిళ బద్వేల్ పట్టణం తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పొలాలు ఇంటి స్థలాలు కొనుగోలు కొనుగోలు చేసినట్లు తెలిశింది దదాపు 40 పైగా ఆమె కొనుగోలు చేశారు ఇందుకోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు ఆమె కొనుగోలు చేసిన వాటిలో చాలా వరకు రాజకీయ ముసుగులో ఉన్న వారు చేసినవే ఇది అందరికి తెలుసు
అయినవారిని నమ్మి ఆ మహిళ అన్ని విధాలుగా మోసపోవడమే కాకుండా ఆర్థికంగా నష్టపోయారు అన్ని విధాలుగా నష్టపోయిన ఆ మహిళ ఎవరు అనేది అందరికీ తెలుసు విషయం ఏమంటే ఇటీవల బద్వేలు అర్బన్ పోలీసులు 13 మందిని నకిలీ ఇంటి పట్టాలు వ్యవసాయ భూముల పట్టాలు తయారుచేసిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు అరెస్టయినా వారిలో కొందరు సదరు మహిళా
ఆమె సోదరుని పేరు చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి కానీ ఆ మహిళా అన్ని విధాలుగా మోసం చేయబడింది తప్ప నకిలీ పట్టాలతో ఏమాత్రం సంబంధం లేదు మరో విశేషమేమంటే ఆమె తమ్ముడికి బద్వేలు పట్టణం ఎన్జీవో కాలనీలో ఇంటి పట్టా ఇచ్చినట్లు పోలీసులకు పట్టుబడిన వారు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

**అర్బన్ సీఐ ఏమన్నారంటే**

బద్వేలు అర్బన్ సీఐ రాజశేఖర్ ప్రశ్నించగాతాను జమ్మలమడుగులో సీఎం ప్రోగ్రామ్ లో ఉన్నానని వచ్చిన తరువాత విషయం తెలుసుకొని వివరాలు చెబుతాను అని తెలిపారు.

# మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు"

## "కూటమి హామీలపై ప్రజలు ప్రశ్నించాలి"

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయి సోమేశ్.**

**ఎమ్మిగనూరు, ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో ఘనంగా నిర్వహించబడింది. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్ గార్ల ఆధ్వర్యంలో చేశారు.అధికారానికి ఆశపడి చంద్రబాబు నాయుడు ప్రజలకు వందల హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా మోసం చేసిన పూర్వాపరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు జన్మహక్కులా మారిందని, ఆయనను "మోసానికి బ్రాండ్ అంబాసిడర్" అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదని విమర్శించారు.నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గుర్తు చేసి, వాటి అమలులో ఎదురైన మోసాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి, కుటుంబాలకు తలపెట్టిన నష్టాన్ని వివరించారు. పింఛన్లు, రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందకపోవడమే కాకుండా, కొత్త పింఛన్లు ఇవ్వకపోవడాన్ని నేతలు తీవ్రంగా ఆక్షేపించారు.రెడ్‌బుక్ పేరిట వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులు పెట్టడం మాత్రం గట్టిగానే కొనసాగుతుందన్నారు. ఏడాదిలోనే రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న అభ్యుదయ మార్గాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.చివరగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమిని నిలదీయాలని ప్రజలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,కో ఆప్షన్ మెంబర్ అబ్రార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి,యు.యు నాగేష్,కరే రాము, పట్టణ కార్యదర్శి గుర్వ మాభాష,జెరుబండి రఘువీర, కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,25వ వార్డు ఇంచార్జ్ జి. శ్రీనివాస్ రెడ్డి,31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్,నాయకులు మోనే హర్ష,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష,నియోజకవర్గ అధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సభ్యులు జశ్వంత్, 17,18 వార్డు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి ని పరామర్శించిన...ఎస్ సి వి నాయుడు,

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 31**



తిరుపతిలో సంకల్ప హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డిని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు గురువారం హాస్పిటల్ పరామర్శించారు, అనంతరం వారు డాక్టర్ ని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకుంటాడని, డాక్టర్ చెప్పడంతో శ్రీజ్ఞాన ప్రసూనాంబ, స్వామి వారి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని వారు కోరుకున్నారు, మాజీ ఎమ్మెల్యే తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల సమస్య రాకుండా చూడాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి. వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఈవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ..ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు.

ఎరువులు నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు.

**ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి:**

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు,

# ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి గారు కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారినీ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయనాగేశ్వర్రెడ్డి ఆయన కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారి స్థాయికి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని వంటి ప్రధాన కేంద్రాలను కలుపుతుంది. ప్రస్తుతం ఈ రహదారి దుర్గతిలో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకంగా మారింది. అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలియజేశారు. ఈ రహదారి జాతీయ రహదారి స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుంది, వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుంది. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారు. దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఎమ్మెల్యే గారి వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు గారు, కర్నూలు ఎంపీ నాగరాజు గారు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.



## తెలంగాణ హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణ స్వీకారం

కొత్త జడ్జిలతో ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్హైకోర్టు జడ్జిలుగా ప్రమాణ స్వీకారం చేసిన గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణా రెడ్డి, చలపతి రావు, గౌస్ మీరా మొహిద్దీన్.:

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సంచలన తీర్పు?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి.

ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు తమ వద్ద పెండింగ్‌లో ఉంచుకోవడం సరికాదన్న సుప్రీం.

## పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై

**సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందించిన: కేటీఆర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుంది తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను రాహుల్ గాంధీ మరియు ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నాను.

ఈ మూడు నెలల సమయంలో 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల కోసం మేము మా పని మొదలుపెడతాం కేటీఆర్ అన్నారు.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా

కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

# జగన్‌కు బిగ్ షాక్ రంగంలోకి ఈడీ!

**అమరావతి, ఉదయం న్యూస్**



లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసులో బుధవారం పట్టుబడ్డ రూ.11 కోట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాల్సిందిగా సిట్‌ను కోరింది. ఈడీ ఎంట్రీతో జగన్ అరెస్ట్ అవుతారంటూ మరోసారి ప్రచారం జోరందుకుంది.

ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఈడీ ఎంట్రీ అయిండి. ఈ కేసులో భాగంగా రూ.11 కోట్ల సీజ్‌కు సంబంధించిన వివరాలు కావాలని సిట్‌ను ఈడీ కోరింది. లిక్కర్ కేసులో ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. బుధవారం శంషాబాద్ కాచారంలో సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఈడీ కోరింది.

**జగన్ అరెస్ట్ అవుతారంటూ!**

ఇదే కేసులో ఇప్పటికే రాజ్ కేసిరెడ్డి స్టేట్మెంట్ రికార్డు చేసిన ఈడి.. ఇటీవల చంద్ర రెడ్డి సైతం విచారించింది. తాజాగా ఈ రూ.11 కోట్లు సీజ్ చేసిన వ్యవహారంలో మరికొందరికి ఈడీ నోటీసులు ఇవ్వనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఓవైపు సిట్, మరోవైపు ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఇదిలా ఉంటే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ స్కామ్ కేసులో అసలు పాత్రధారి జగనే అంటూ కొన్ని కథనాలు వచ్చాయి. ఒకవేళ ఇప్పటికే ఈ కేసులో అరెస్టైన నిందితులు ఇచ్చే స్టేట్మెంట్ లో జగన్ పేరు వస్తే ఆయన్ను అరెస్ట్ చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఈ కేసు ఎటు దారి తీస్తుందో వేచి చూడాలి.

**మరో కీలక నిందితుడు అరెస్ట్?**

లిక్కర్ స్కామ్ కేసులో మరొకరిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కీలక నిందితుడు వరుణ్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కలెక్షన్ గ్యాంగ్‌లో వరుణ్ కీలక వ్యక్తిగా గుర్తించారు.

అయితే ఈ లిక్కర్ కేసు నమోదైన వెంటనే వరుణ్‌ను కొందరు కీలక వ్యక్తులు దేశం దాటించారు. ఇప్పటికే వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఈ కేసుకు సంబంధించి వరుణ్ నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. గురువారం నేడు, మరికొన్ని ప్రాంతాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డితో సహా మరో 12 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**



వీపనగండ్ల -జులై -31: వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో గ్రామ రైతు సంఘం మహిళా సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవనంలో సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ, శ్రీ, రావుల గిరిధర్ ఐపీఎస్., గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో పుల్గర్ చర్ల గ్రామంలోనే కాకుండా ఈ క వీపనగండ్ల మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని పులగర్ చెర్ల నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ గారు అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, సీసీఎస్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి ఇప్పుడు గ్రామ రైతు కమిటీ సంఘం, మహిళా సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను

# ప్రజల్లోకి తీసుకపోవాలి..



**ఉదయం న్యూస్ వనపర్తి**

టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే..ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని సన్మానించిన టీడబ్ల్యూ జేఎఫ్ పట్టణ కమిటీ. టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ నూతన కమిటీ ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు. వనపర్తి పట్టణ టీడబ్ల్యూ జేఎఫ్ నూతన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే ను ఆయన నివాస గృహం దగ్గర మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కు వనపర్తి పట్టణ అధ్యక్షుడు కడమంచి శేఖర్ ప్రధాన కార్యదర్శి దుప్పల్లి సురేష్ పూల మొక్క అందజేసి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకపోవా లన్నారు. రాజకీయ పార్టీల కు అతీతంగా ఉండి జర్నలిస్టు లు తమ వృత్తి ని కొనసాగించాలన్నారు. మంచి, చెడు ను గుర్తించి ప్రజలను మెల్కొాపే వార్తలు రాయాలన్నారు. ఈ సమాజంలో ప్రధాన భూమిక పోషించేవి పత్రికలన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ, మహిళ సాధికారిత, ఉద్యోగ,ఉపాది,శాస్త్ర సాంకేతిక రంగంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు కు పోతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు వెయ్యి కోట్ల నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ఒక ఐటీ టవర్ పనులకు టెండర్లు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రపంచానికి తెలియప రుచాల్సిన గురుతర బాధ్యత జర్నలిస్టు లపై ఉందన్నారు. జర్నలిస్టు లు అందరికి మార్గదర్శకులుగా ఉండాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు. ప్రతి జర్నలిస్టు కు హెల్త్ కార్డ్ లు ఇప్పించ్చే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. అదే విధంగా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారదిగా ఉండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు . అర్హులైన జర్నలిస్టు లకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. పవిత్రమైన పత్రిక రంగాన కలంకం చేయకుండా జర్నలిస్టు లు మలుసుకోవాలన్నారు. జర్నలిస్టు లకు అన్ని వేళల్లో తాను అండగా ఉంటానని, అందుకు జర్నలిస్టు లు కూడా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఎత్తి పట్టి రాయాలన్నారు. టీడబ్ల్యూ జేఎఫ్ జర్నలిస్టు లందరికీ ఆయన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు అంబటి స్వామి జర్నలిస్టు ల సమస్యలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహబూబ్ నగర్ టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు వాకిటి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి,బంకల రవి, కోశాధికారి పవన్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి నిరంజన్ ,హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శులు ,విష్ణువర్ధన్ సాగర్, బాలరాజు, ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి సుజిత్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు ఎం.డి ముజీబ్ కార్యదర్శులు చాంద్ బాషా సిరిగిరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సింది పోయి మీన వేషాలు లెక్కవేస్తుంది కావున కేంద్ర ప్రభుత్వానికి ...

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత చేయాలని జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష. జిల్లా కేంద్రంలో వారి నివాసంలో పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ. . తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలనీ తెలంగాణ జనసమితి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన జరిపిన అనంతరం బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్ లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతున్నాం. బి. సి రిజర్వేషన్లపై, బిజెపి.వాదన అసంబద్ధమైనది. రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన విధానాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల భాగస్వామ్యం నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ సమాజంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకము ఈ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల భాగస్వామ్యం చేయకపోవడం అప్రజాస్వామికమే. బిజెపి ప్రభుత్వం ఈ విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోకుండా ప్రజలను గంధర గోల పరిచే ప్రయత్నం చేస్తున్నది.మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా తన వైఖరి చెప్పకుండా దాటవేస్తూ దోబూచులాడుతోంది. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది హృదయపూర్వక సాధించుకున్న రిజర్వేషన్లకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.. సమావేశంలో పాల్గొన్నవారు.పిక్కిలి బాలయ్య . మండల అధ్యక్షులు.శాంతారామ్ నాయక్ టౌన్ ప్రధాన కార్యదర్శి. కె రమేష్. తదితరులు పాల్గొన్నారు

# చిన్నకోడూరు మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్ కె. హేమావతి



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

గురువారం చిన్నకోడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని డాక్టర్ మరియు సిబ్బంది ప్రతి ఒక్కరు డిప్యూటెషన్ మరియు ఇతరత్ర విధుల్లో ఉన్న లెటర్ రిజిస్టర్ లో పెట్టాలని తెలిపారు. అన్ని గదులు పరిశీలించి ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు చేస్తున్నారు ఎక్కువగా ఎలాంటి పరీక్షలు చేస్తున్నారని ఆరా తీశారు. స్టోర్ రూమ్ లో మెడిసిన్ లను పరిశీలించి కాలం చెల్లిన మందులు వాడకూడదని తెలిపారు. రోగులతో మాట్లాడుతూ. పీహెచ్ఓ లో వైద్యం ఎలా చేస్తున్నారు ఆరా తీసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని మెరుగైన వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ఏఎన్ఎం లతో మాట్లాడుతూ మీ గ్రామంలో ప్రెగ్నెన్సీ మహిళల వివరాలు కలిగి ఉండి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకునేలా, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని తెలిపారు.
చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పేమెంట్ కు ఎలాంటి ప్రాబ్లం ఉండదని త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు.
అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతిపై ఎంపీడీవోతో సమీక్షించి చిన్నకోడూరు మండలంలో మొత్తం 521 ఇండ్లు మంజూరు కాగా 300 ఇండ్ల నిర్మాణంలో ప్రారంభించడం జరిగిందని మిగతా ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టి త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలని అన్నారు.
అలాగే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న 17 ఇండ్లకు గాను ప్రారంభించిన 15 ఇండ్ల నిర్మాణం కూడా అతివేగంగా పూర్తి చేయించాలని ఎంపీడీవో జనార్దన్ ను ఆదేశించారు.
తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డిస్పోజల్ ప్రగతిని పరిశీలించి అన్ని కేటగిరీలలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై రెవెన్యూ అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టి అవసరమైన నోటీసులు జారీచేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తాసిల్దార్ సలీమ్ మియా, డిప్యూటీ తాసిల్దార్ మధును ఆదేశించారు.
చిన్నకోడూరు పోస్ట్ ఆఫీస్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా అందజేస్తున్న పింఛన్ పద్ధతిని పరిశీలించారు. పింఛన్ వస్తుందా లేదా అని పింఛన్ దారులతో మాట్లాడి తెలుసుకున్నారు.
సాంకేతిక సమస్యల ఇబ్బంది లేకుండా చూసుకొని పింఛన్దారులందరికీ నిర్ణీత సమయంలో పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని పోస్ట్ మాస్టర్ కు సూచించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2 ను సందర్శించి ఎరువుల సరఫరా రిజిస్టర్ ను పరిశీలించారు. ఎరువులు అక్రమంగా ఎవరికి సరఫరా జరగకుండా చూడాలని, ఎరువుల సరఫరా వివరాలు రైతు, గ్రామాల వారిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని, స్టాక్ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా పర్యవేక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారి మరియు ఏడి అగ్రికల్చర్ ను ఆదేశించారు.

# బీఆర్ఎస్ సమరశంఖం.!!

**మేధావులు నిపుణులతో కేసీఆర్ మేధోమథనం**

**న్యాయవాదులతోనూ సుదీర్ఘ సంప్రదింపులు**

**ఇటు ప్రజా ఉద్యమం అటు న్యాయపోరాటం**

**ద్విముఖ వ్యూహంతో గులాబీ దండు ముందుకు**

**హైదరాబాద్ ప్రతి, ఉదయం న్యూస్**



ఇప్పటికే విద్యార్థులను చైతన్యపరుస్తున్న బీఆర్ఎస్వ బనకచర్ల ప్రాజెక్టును కట్టి, తెలంగాణను ఎండబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తుండటం, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకరించే ధోరణిలో వ్యవహరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తున్నది. బనకచర్ల ప్రాజెక్టును నిలువరించేందుకు ఒకవైపు క్షేత్రస్థాయిలో ప్రజలను పోరాటాలకు సమాయత్తం చేస్తూనే, మరోవైపు సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేసేందుకు సైతం బీఆర్ఎస్ సన్నద్ధమవుతున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. ఈ ప్రాజెక్టు కారణంగా తెలంగాణకు వాటిల్లే నష్టంపై, ముందుకు వెళ్లకుండా ఏపీని, అనుమతులు ఇవ్వకుండా కేంద్రాన్ని నిలువరించేందుకు ఉన్న మార్గాలపై మేధావులు, సాగునీటిరంగ నిపుణులతో మేధోమథనం సాగిస్తున్నారు. న్యాయవాదులతో సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగకుండా ఉండేందుకు న్యాయస్థానాల్లో ఎలా ముందుకు పోవాలనే దానిపై కార్యాచరణ రూపొందిస్తున్నారు. నేడో, రేపో సుప్రీంకోర్టులో కేసు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, కేసీఆర్ దిశానిర్దేశంలో గులాబీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ చర్చలు పెడుతున్నాయి. ప్రత్యేకంగా సమావేశాలను ఏర్పాటుచేస్తూ బీఆర్ఎస్ నాయకత్వం సైతం ప్రాజెక్టు కారణంగా తెలంగాణకు వాటిల్లే నష్టంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు యూనివర్సిటీలు, కాలేజీల బాట పట్టి, విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్నారు. బనకచర్లతో తెలంగాణకు వాటిల్లబోయే ప్రమాదాన్ని విడమరచి చెప్తున్నారు.
మొదటి నుంచీ ఉద్యమిస్తున్నది బీఆర్ఎస్సే
తెలంగాణ ప్రయోజాల కోసం, నీటి హక్కుల కోసం మొదటి నుంచీ ఉద్యమిస్తున్నది బీఆర్ఎస్ ఒక్కటే. నదీజలాల్లో ఉమ్మడి పాలకులు చేస్తున్న ద్రోహాన్ని, దోపిడీని లెక్కలు సహా బట్టబయలు చేసి, ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేసింది. నీటి హక్కులను విడమరచి చెప్పింది. నీళ్లనే నినాదంగా మలిచి ఉద్యమించింది. యావత్ తెలంగాణ సమాజాన్ని మమేకం చేసింది. స్వరాష్ట్రంలోనూ, పదేండ్ల పాలనలోనూ తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేకుండా పోరాడింది. సుప్రీంకోర్టు తలుపుతట్టి, కేంద్రం మెడలు వంచి, న్యాయమైన నీటివాటాల పంపిణీ కోసం సెక్షన్-3ని సాధించింది. అనేక ప్రాజెక్టులకు అనుమతులను రాబట్టింది. ప్రాజెక్టులను పూర్తిచేసి సత్వర ప్రయోజనాలను తెలంగాణ రైతాంగానికి అందించింది. అధికారంలో ఉన్న పదేండ్లపాటు కేసీఆర్ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇవ్వని ప్రాధాన్యం సాగునీటి రంగానికి ఇచ్చారు. ఏటా రూ.25-26 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసి సాగునీటి రంగ ముఖచిత్రాన్ని మార్చారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిలా చేశారు. బీఆర్ఎస్‌కు నీటి విలువ తెలుసు%ెూ% తెలంగాణ రైతుల క’న్నీటి’ విలువా తెలుసు కాబట్టే, బనకచర్లతో ముంచుకొస్తున్న ముప్పును ముందుగానే గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఇక్కడో మాట%ెూ% ఢిల్లీలో చంద్రబాబు బాట పట్టి కమిటీ ఏర్పాటుకు సంతకం చేసి వచ్చారు. ఈ నేపథ్యంలో బనకచర్లను నిలువరించేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నది. రాజకీయంగా తలలు ఎగిరిపడటమే, నిజానికి నదీ జలాల వివాదం తేలాలంటే దశాబ్దాల కాలం పడుతుంది. అలాంటిది దశాబ్దాల పోరాటం%ెూ%మరో దశాబ్దంపాటు కేంద్రంపై ఒత్తిడి ఫలితంగా ఇప్పుడు కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను తేల్చేందుకు బ్రిజేశ్ ట్రిబ్యునల్ విచారణ జరుగుతున్నది. ఇలాంటి కీలక సమయంలో బనకచర్ల వంటి చిచ్చును రేపడం%ెూ% బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి అడ్డుకోవాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు సహకరించడమంటే రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని కూడా బలిపీఠంపైకి ఎక్కించడమేనని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.
ఇందుకు తెలంగాణ ఉద్యమాన్ని ప్రబల తార్కాణంగా చూపుతున్నారు.
కృష్ణా జలాల్లో జరిగిన తీవ్ర అన్యాయాన్ని ప్రశ్నించే క్రమంలో నీటిలో పుట్టిన ఉద్యమం నిప్పులా ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ బిక్కచచ్చి పదేండ్లపాటు అధికారానికి దూరమైంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో గోదావరి జలాల్లోనూ చారిత్రక అన్యాయానికి పూనుకుంటున్నది. మరోవైపు, బీఆర్ఎస్ బనకచర్లపై జంగ్‌సైరన్ మోగించి కార్యాచరణను సిద్ధం చేసుకున్నది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ బనకచర్లను నిలువరించేందుకు పూనుకోకపోతే రాజకీయంగా తలలు ఎగిరిపడక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై, రాంరెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ :

**వనపర్తి జిల్లాఉదయం న్యూస్**



పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడపాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ గారు అన్నారు వనపర్తి జులై -31: జిల్లా పోలీసు శాఖలో దాదాపు 35 సంవత్సరాల పాటు సేవాలందించి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ ఆర్, రాంరెడ్డి దంపతులను గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్., గారు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించి ఏఎస్సై పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు.

పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు.

పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు.

ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.

పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అప్పటివరకు స్థానిక ఎన్నికలు వాయిదా పడే ఛాన్స్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చే వరకు స్థానిక ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 5న సీఎం రేవంత్ ఢిల్లీలో ధర్నా చేయనున్నారు. రాష్ట్రపతి, ప్రధానితో పాటు ఇండియా కూటమి మద్దతు కోరనున్నారు. బీసీ రిజర్వేషన్ల జాజ్కోసం అన్ని పార్టీల బీసీ నాయకులు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎన్నికలు ఆలస్యమైతే నిధుల విడుదలలో ఇబ్బందులు వస్తాయని పొన్నం ఆందోళన వ్యక్తం చేశారు.

## వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీపదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వనిBRS కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యంవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డివనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలలకు సంబంధించి బుధవారం 22968 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారుఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 3489 మంది లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారుఅదేవిధంగా పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారుఅదేవిధంగా వనపర్తి మండలం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని %MB% ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...

గత 10 సంవత్సరాల %దీ=వా% పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే గారు విమర్శించారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారుగ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారుప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారువనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారుఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తి లో కొనసాగుతున్నాయన్నారుదాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారువనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారుకాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్థకం అయిపోదని ఎమ్మెల్యే దూషించారుకాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై అనునిత్యం విమర్శలు చేసే %KTR% కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారువనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారునేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఘన్పూర్ సింగిల్బండ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, క్యామరాజు,

వెంకట్రావు, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, రమేష్, పెద్దమందడి మండలానికి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల పట్టణ నాయకులు మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మైనార్టీ నాయకులు రహీం, వనపర్తి మండల అధ్యక్షులు

రవి కిరణ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్లు సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఆయా మండలాల తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు.?

**ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్**



ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపుఆంధ్రప్రదేశ్ విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ బ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై కీలక అప్‌డేట్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై కీలక అప్‌డేట్ తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ వేగంగా జరుగుతోంది. అయితే కొత్త రేషన్ కార్డుల మంజూరు,పాత కార్డుల్లో సభ్యుల నమోదు ప్రక్రియ ఇంకా కొసాగుతోంది. కార్డుల డిజైన్లు ఖరారు కాకపోవడంతో వాటి స్థానంలో లబ్ధిదారులకు ప్రస్తుతానికి మంజూరు పత్రాలు ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ఏ యు జి,10 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ మంజూరు పత్రాలనే సంక్షేమ పథకాలకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. కొత్త కార్డుల డిజైన్ ఫైనల్ అయిన తర్వాత ప్రింట్ చేసి అర్హులకు ఇవ్వనున్నారు.

# దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు కనీస వసతులు కల్పించడంలో అధికారుల వైఫల్యం.

**దుర్గంధ భరితంగా, అపరిశుభ్రంగా దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్..**

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు పరిశీలన.**

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూలై 31**



మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బి. రవికుమార్, ఎం. రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్ లు ఆరోపించారు. గురువారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బృందం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల సౌకర్యార్థం కనీసం త్రాగడానికి మంచి నీళ్లు ఏర్పాటు చేయడం లేదన్నారు. అత్యవసర పరిస్థితులలో మలమూత్ర విసర్జనాల కోసం వెళ్తే తాళం వేసి ఉండడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 44 గ్రామాలకు కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన చెందారు. గతంలో అనేకమార్లు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు నెలకొన్న సమస్యలపై యువజన సంఘం ఆధ్వర్యంలో అధికారులకు విన్నపించినప్పటికీ చర్యలు చేపట్టలేదన్నారు. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, బంకులు నుండి అనేక మార్గాల్లో ఆదాయ వనరులు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ బస్టాండ్ నందు మహిళలు గర్భిణీ స్త్రీలు వయా వృద్ధులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, లెట్రిన్, బాత్రూం సౌకర్యాలు కల్పించాలని, బస్టాండు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, మారుతి, రఘు, రాజీవ్, మురళి, చంద్రశేఖర్, బాలాజీ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ అభివృద్ధిలో భాగంగా (ఐ.టి.ఐ) లో అత్యాధునిక కోర్సులు



**ఉదయం న్యూస్ వనపర్తి**

తెలంగాణ గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తెలంగాణ రైసింగ్ 2047 విజన్ లో భాగంగా టాటా కంపెనీ వారి సయోజన్యం తో ఐ.టి.ఐ లను ఏ.టి.సి(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్) లు గా అభివృద్ధి చేయడం జరిగింది. ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో క్రొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు వృత్తి విద్య కోర్సుల అడ్మిషన్స్ రీత్యా పోస్టర్ ఆవిష్కరణ కై వనపర్తి గౌరవ శాసన సభ్యులు, శ్రీ తూడి మేఘా రెడ్డి ని ఈరోజు గౌరవ పూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఐ.టి.ఐ/ ఏ.టి.సి యొక్క వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. గౌరవ ఎం. ఎల్. ఏ. కోర్స్ ల వివరాలు, ఏ.టి.సి. నిర్మాణ పనులను గూర్చి, అక్కడి కళాశాలలో గల అవసరాలను గూర్చి కళాశాల ప్రిన్సిపాల్ తో చర్చించడం జరిగింది. అందుకు గాను ఎం.ఎల్.ఏ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, కళాశాల బృందం మరియు %NSUI% జిల్లా నాయకులు శ్రీకాంత్ , శేషాంక్ సాగర్ ,అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , కె శివ పాల్గొన్నారు .

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది..సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి.ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...



జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.



ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్తా ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్తా మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.

ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.



ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.



కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్‌లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది. ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళు_ంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.



మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.













# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.

జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.

టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..



క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.



పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.

అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని. కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది.దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.

కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా ట్యాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.



దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!



ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రుచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మినీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే..









వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌పాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.

టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హోల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.

పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు

ప్రకాశవంతమై చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.



చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.

# 45 నిమిషాలు కీలకం..



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన నటించిన పాన్ ఇండియా చిత్రం 'కింగ్డమ్' గురువారం విడుదల కానుంది. స్పై యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాకు మంచి బజ్ క్రియేట్ చేసింది. అడ్వాన్స్ బుకింగ్స్ దుమ్మురేపుతున్నాయి. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో అన్నదమ్ముల సెంటిమెంట్ తో రూపొందిన ఈ చిత్రానికి దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పాజిటివ్ రివ్యూ ఇవ్వడంతో అంచనాలు మరింత పెరిగాయి.రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్'. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ పాన్ ఇండియా చిత్రం మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం (జులై 31) ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. దానికి తగ్గట్టుగానే అడ్వాన్స్ బుకింగ్స్ దుమ్ములేపుతున్నాయి. సినిమా పక్కా హిట్ అంటూ ఇప్పుడు ఫస్ట్ రివ్యూ కూడా వచ్చేసింది.

'కింగ్డమ్' అనేది స్పై యాక్షన్ డ్రామా. అన్నదమ్ముల సెంటిమెంట్ తో ఒక గ్యాంగ్ స్టర్ కథను చెప్పబోతున్నారు. 160 నిమిషాలు (2.40 గంటలు) రన్‌టైమ్ తో థియేటర్లలోకి రాబోతోంది. దీనికి సెన్సారు బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్ కలబోసి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సెకండాఫ్ లో వయలెన్స్ ఎక్కువగా ఉన్న సన్నివేశాలను సీజీతో కవర్ చేయడంతో పాటుగా ఒక డైలాగ్‌ను మ్యూట్ చేసి, ఓ అసభ్యకర పదాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. సెన్సార్ సభ్యుల నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినట్లుగా సమాచారం. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సైతం ఈ సినిమాకి పాజిటివ్ రివ్యూ ఇచ్చారు.

రీరికార్డింగ్ లేకుండా చూసినప్పటికీ సినిమా అద్భుతంగా అనిపించిందని చెప్పారు. సినిమాలో కీలక భాగమైన 45 నిమిషాలు చూశానని, పక్కా హిట్ అవుతుందని సందీప్ నమ్మకంగా చెప్పారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చూసినప్పుడే టెర్రిఫిక్ గా అనిపించిందన్నారు. మూవీలో విజయ్ మూడు నాలుగు లుక్స్ లో కనిపిస్తారని హింట్ ఇచ్చిన వంగా.. జైలు ఎపిసోడ్ లో లుక్ సూపర్బ్ అని కొనియాడారు. 'కింగ్డమ్' సినిమాలో యాక్షన్ అదిరిపోయిందని, ఎక్కడా ఓవర్ గా అనిపించలేదని సందీప్ రెడ్డి వంగా చెప్పారు. ముందే ఈ సినిమా స్టోరీ తెలుసని, తాను చూసిన గంట సినిమాతో రిజల్ట్ ఏంటనేది గెస్ చేయగలనని అన్నారు. సందీప్ వంగా లాంటి డైరెక్టర్ సినిమా తప్పకుండా హిట్ అవుతుందని చెప్పడంతో, పక్కా బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఈ చిత్రంతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తారని నమ్మకంగా చెబుతున్నారు.







# పాయల్ రాజ్‌పుత్ ఇంట తీవ్ర విషాదం..

హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె తండ్రి విమల్‌కుమార్ రాజ్‌పుత్ కన్నుమూశారు. ఆయన వయసు 67 ఏళ్లు. కొంతకాలంగా అన్నవాహిక క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆయన జులై 28న కన్నుమూసినట్లు పాయల్ బుధవారం తన ఇన్‌స్టా అకౌంట్లో పోస్ట్ చేసింది. తన తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని కొంతకాలం క్రితమే ఆమె వెల్లడించింది. ఆరోగ్యంగా తిరిగొస్తారని అనుకుంటుంటే పరిస్థితి విషమించి లోకాన్ని విడిచి వెళ్లిపోయారని తెలిపింది. తన తండ్రిని కాపాడుకునేందుకు తాను అన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదని పాయల్ ఎమోషనల్ అయింది. 'మిమ్మల్ని దక్కించుకునేందుకు చేసిన పోరాటంలో ఓడిపోయా.. నన్ను క్షమించండి నాన్నా' అంటూ ఆమె రాజుకొచ్చింది. ఈ పోస్ట్ చూసిన సెలబ్రెటీలు, నెటిజన్లు పాయల్ రాజ్‌పుత్‌కి ధైర్యం చెబుతున్నారు. ఈ విషాదం నుంచి త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడిపేలా నీకు ఆ దేవుడు ధైర్యం ఇవ్వాలంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఢిల్లీకి చెందిన పాయల్ రాజ్‌పుత్ సినిమాల మీద ఆసక్తితో గ్రాడ్యుయేషన్ చదువుతుండగానే ఇండస్ట్రీకి వచ్చింది. 2017లో పంజాబీ మూవీ 'చన్నా మేరేయా'తో అరంగ్రేటం చేయగా... 'వీరే కి వెడ్డింగ్'తో బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. అదే ఏడాది 'ఆర్ఎక్స్ 100'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తన అందచందాలో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. రొమాన్స్ సీన్లలో బెరుకు లేకుండా నటించడం, అందాల ప్రదర్శనకు కండిషన్లు పెట్టకపోవడంతో తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకుంది. శారీరక సుఖం కోసం హీరోని లవ్ పేరుతో వాడుకుని ఆ తర్వాత వేరొకరిని పెళ్లి చేసుకుని వెళ్లిపోయే ఇందు పాత్రలో పాయల్ రాజ్‌పుత్ నటన ప్రేక్షకుల్ని కట్టిపడేసింది.





# ఇంతకంటే ఏం కావాలి



టాలీవుడ్ హిట్ జోడి విజయ్ దేవరకొండ రష్మిక మందన్నా మళ్లీ కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'వీడీ 14' చిత్రంలో రష్మిక కథానాయికగా ఎంపికైందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రాయలసీమ హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనుందని తెలుస్తోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్'లో విజయవంతమైన జంటగా నిలిచిన విజయ్, రష్మిక కాంబినేషన్ రిపీట్ అవుతుందన్న వార్త ఫ్యాన్స్‌ని ఖుషీ చేస్తోంది.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందానా కొంతకాలంగా ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీళ్లిద్దరు కలిసి వెకేషన్స్‌కి, పార్టీలు, రెస్టారెంట్‌కి కలిసి వెళ్తుంటారు. అలాగే టీ షర్టులు, కూలింగ్ గ్లాసెస్ మార్చుకుంటూ తమ రిలేషన్‌షిప్‌పై హింట్స్ ఇస్తుంటారు. కానీ ఎప్పుడూ తమ ప్రేమ, పెళ్లి గురించి మాత్రం నేరుగా బయటికి చెప్పరు. కెరీర్ పరంగా చెప్పాలంటే పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర చిత్రాలతో రష్మిక రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇండియాలో ఎక్కువ డిమాండ్ ఉన్న నటి రష్మికనే అంటే అనుమానం అక్కర్లేదు. మరోవైపు విజయ్ దేవరకొండ కెరీర్ మాత్రం పడుతూ లేస్తూ కొనసాగుతోంది. 2018లో గీత గోవిందం, టాక్సీవాలా చిత్రాలతో విజయాలు అందుకున్న విజయ్‌కి అప్పటి నుంచి సరైన హిట్ లేదు. డియర్ కామ్రేడ్, వరల్డ్ ఫేమస్ లవర్, లైగర్, ఖుషీ, ఫ్యామిలీ స్టార్ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. ప్రస్తుతం విజయ్ ఆశలన్నీ 'కింగ్‌డమ్' మీదే ఉన్నాయి.

విజయ్ దేవరకొండ, రష్మిక కలిసి గీత గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం మొదలైనట్లు టాక్. అయితే ఆ చిత్రాల తర్వాత వీరిద్దరు కలిసి నటించలేదు. దీనిపై ఫ్యాన్స్ చాలా అసంతృప్తిగా ఉన్నారు. విజయ్‌కి, రష్మికకి చాలాసార్లు రిక్వెస్ట్ చేస్తూనే ఉంటారు. అయితే తాజాగా వారి ఆశలు ఫలించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రేమ పక్షులు తాజాగా ఓ చిత్రంలో కలిసి నటించనున్నారట.

టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీరి కాంబినేషన్లో వచ్చిన రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'టాక్సీవాలా' మంచి విజయాన్ని అందుకుంది. దీంతో ఈ కాంబో రిపీట్ కాబోతుందన్న వార్తలతో ప్రాజెక్టుపై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది. 'కింగ్‌డమ్' రిలీజ్ తర్వాత విజయ్ దేవరకొండ ఈ యూనిట్‌తో జాయిన్ కానున్నాడట. అయితే ఈ మూవీలో హీరోయిన్ ఎవరన్నది సస్పెన్స్‌గా మారింది. అయితే ఇందుకు సంబంధించి వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీలో విజయ్ సరసన రష్మిక మందానా నటించనుందట. ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి ఇక పండగనే చెప్పాలి. దీనిపై త్వరగా అప్‌డేట్ ఇవ్వాలని నెటిజన్లు మేకర్స్‌ని డిమాండ్ చేస్తున్నారు



# స్పెషల్ సాంగ్ లీక్..

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ ఎంపికైందనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్. ఈ విషయాన్ని చిత్ర బృందం సీక్రెట్ గా ఉంచినా, మౌని రాయ్ స్వయంగా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ లీక్ చేసింది. చిరుతో కలిసి డాన్స్ చేయడం గొప్పగా ఉందని ఆమె తెలిపింది. దీంతో ఈ పాటలో చిరు లుక్ కూడా రివీల్ అయింది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మల్లిడి వసిష్ఠ దర్శకత్వంలో భారీ స్థాయిలో ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతోంది. చాలాకాలంగా సెట్స్ మీదున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. చివరి షెడ్యూల్ లో ఓ స్పెషల్ సాంగ్ ను షూట్ చేశారు. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. కానీ ప్రత్యేక గీతంలో బాస్ పక్కన ఆడిపాడిన అందాల భామ ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. అయితే ఇప్పుడు ఆమె ఎవరనేది రివీల్ అయిపోయింది.

'విశ్వంభర' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ ని తీసుకున్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఫిలిం సర్కిల్స్ లో ఈ సంగతి అందరికీ తెలుసు కానీ, మేకర్స్ సైడ్ నుంచి అఫిషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఇటీవల చిత్ర బృందం సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో, ఫోటోలలో కూడా ఆమె కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో ఏదైనా ప్రత్యేక సందర్భంలో చిరంజీవి సినిమాలో ప్రత్యేక గీతంలో నటించిన హీరోయిన్ ని అధికారికంగా ప్రకటిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు తాజాగా మౌని రాయ్ స్వయంగా ఈ విషయాన్ని లీక్ చేసేసింది.

'విశ్వంభర' చిత్రంలో చిరంజీవితో కలిసి తాను స్పెషల్ సాంగ్ చేసినట్లుగా ఇన్‌స్టాగ్రామ్ లో మౌనీ రాయ్ బుధవారం ఓ పోస్ట్ పెట్టింది. లెజండరీ యాక్టర్ పక్కన డ్యాన్స్ చేశాననే ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, బాస్‌తో కలిసున్న రెండు ఫోటోలని షేర్ చేసింది. అక్కడితో ఆగకుండా షూటింగ్ వీడియో క్లిప్, డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోని కూడా పంచుకుంది. దీనికి చిరుని కూడా ట్యాగ్ చేసింది. దీంతో మేకర్స్ దాచిపెట్టిన అప్డేట్, ఓపెన్ అయిపోయింది. దీంతో పాటుగా ఈ పాటలో చిరు గెటప్, సెటప్ రివీల్ అయింది. మామూలుగా మెగాస్టార్ తన సినిమాలకు సంబంధించిన లీక్స్ ఇస్తున్నారు. చిరు లీక్స్ ని మించిపోయేలా మౌనీ రాయ్ ఫొటోలతో పాటుగా వీడియోని కూడా లీక్ చేసిందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

"గత కొన్ని రోజులుగా చిరంజీవి సార్ పక్కన డ్యాన్స్ చేసినందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఆయనొక లెజెండరీ నటుడు మాత్రమే కాదు, అంతకంటే మంచి మనిషి కూడా. ఈ అద్భుతమైన అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆప్యాయతకు, బెస్ట్ బిర్యానీకి ధన్యవాదాలు. మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాము. గణేష్ ఆచార్య మాస్టర్ తో ఈ నెలలో మరోసారి కలిసి పనిచేయడం, రెండు పాటలలో ఆయన్నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవడం ఎంతో అదృష్టం. రిహార్సల్స్‌లో నా డ్యాన్స్ రొటీన్‌ను ఆయనకు చూపించడానికి నేను ఎప్పుడూ భయపడడుతుంటాను. త్వరలో కలుద్దాం. విశ్వంభర పాటను మీ అందరికీ చూపించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని మౌనీ రాయ్ పోస్టులో పేర్కొన్నారు. ఆమె షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అయ్యాయి. అయితే కాస్త ఆలస్యంగా ఈ విషయం గ్రహించిన ఈ బ్యూటీ.. ఆ పోస్ట్ ని డిలీట్ చేసింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

'విశ్వంభర' సినిమాలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషికా రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, సౌరవ్ లోకేష్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. స్పెషల్ సాంగ్ కి మాత్రం భీమ్స్ సిసిరోలియో ట్యూన్స్ కంపోజ్ చేశారు. ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ నిర్వహించారు. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా చేశారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో విక్రమ్, వంశీ, ప్రమోద్ భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# నా చెంప కందిపోయింది..

తెలుగులో నటించిన 'చంద్రలేఖ' సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఆసక్తికర సంఘటనను ఇషా కొప్పికర్ తాజా ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. నాగార్జున తనను కొట్టే సీన్‌లో మొదట మెల్లగా కొట్టగా సీన్ సరిగ్గా రాకపోవడంతో గట్టిగా కొట్టాలని చెప్పిందట. దీంతో నాగార్జున ఆమె చెంపపై ఏకంగా 14-15 సార్లు గట్టిగా కొట్టారట. సీన్ బాగానే వచ్చినా షూటింగ్ తర్వాత ఆమె ముఖం మొత్తం కందిపోయిందట. చెంపపై వాతలు పడటంతో నాగార్జున క్షమాపణలు చెప్పారని ఇషా కొప్పికర్ తెలిపింది.

అక్కినేని నాగేశ్వరరావు నటన వారసుడిగా 'విక్రమ్' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అక్కినేని నాగార్జున అగ్రహీరోగా ఎదిగారు. తండ్రికి తగ్గ వారసుడని ప్రశంసలు అందుకుంటూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు. అందరి హీరోల్లాగే ఆయన కెరీర్లోనూ హిట్లు, ఫ్లాపులున్నా ప్రేక్షకులని అలరించడమే తన మొదటి ప్రాధాన్యతగా భావిస్తారు నాగార్జున. స్క్రిప్ట్ విషయంలో వేలు పెట్టకుండా దర్శకుడు ఏది చెబితే అది చేసుకుని వెళ్లిపోవడమే ఆయన నైజం. ఇక హీరోయిన్లతో ఆయన రిలేషన్ గురించి ఎన్నో ప్రచారాలు జరిగినా పట్టించుకోకుండా తన సినీ కెరీర్‌ని, ఫ్యామిలీని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్లిపోతున్నారు.

హీరోగా వరుస ఫ్లాపులు రావడంతో రూటు మార్చి క్యారెక్టర్ ఆర్టిస్టు అవతారమెత్తారు. ఇటీవల వచ్చిన 'కుబేర'లో ఆయన పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తోన్న 'కూలీ'లలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా నాగార్జునపై ఓ బాలీవుడ్ హీరోయిన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ మేటర్ ఏంటంటే.. ఓ సినిమా షూటింగ్ సమయంలో నాగార్జున ఆమెను 14 సార్లు చెంపపై కొట్టారట.

నాగార్జున, కృష్ణవంశీ కాంబినేషన్లో వచ్చిన 'చంద్రలేఖ' మూవీ చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఆ సినిమా ఫ్లాప్ అయినా అందులోని పాటలు ఇప్పటికీ అలరిస్తుంటాయి. బాలీవుడ్ హీరో సంజయ్ దత్ కూడా చిన్న పాత్రలో కనిపిస్తారు. రమ్యకృష్ణ, ఇషా కొప్పికర్ హీరోయిన్లుగా నటించారు. అందులో నాగార్జున ప్రియురాలిగా, అక్క కోసం త్యాగం చేసే చెల్లిగా ఇషా నటనతో మెప్పించింది. అయితే ఇందులో క్లైమాక్స్ సీన్‌లో ఇషా కొప్పికర్‌ని నాగార్జున చెంప దెబ్బ కొట్టే సీన్ ఉంటుంది. ఆ సీన్ కోసం చాలా టేకులు తీసుకున్న నాగార్జున ఆమె చెంప మీద ఏకంగా 14 సార్లు కొట్టారట. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో ఆమె గుర్తుచేసుకుంది.

"చంద్రలేఖ' తెలుగులో నా రెండో సినిమా. అందులో నాగార్జున నన్ను కోపంతో కొట్టే సీన్ ఉటుంది. మొదట ఆయన నన్ను మెల్లగా కొట్టగా సీన్ పండలేదని డైరెక్టర్ చెప్పారు. దీంతో పర్లేదు గట్టిగానే కొట్టండి అని నేను ఆయనతో చెప్పాను.

ఆ సీన్‌కి ఆయన టేకులు ఎక్కువ తీసుకోవడంతో నా చెంప పగిలిపోయింది. ఏకంగా 14-15 సార్లు ఆయన నన్ను కొట్టారు. ఆఖరికి డైరెక్టర్ టేక్ ఓకే అని చెప్పడం నేను హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాను. సీన్ పూర్తయ్యాక చూసుకుంటే నా చెంపపై వాతలు పడి ఎర్రగా కందిపోయింది. నా పరిస్థితి చూసి నాగార్జున సారీ చెప్పారు. పర్లేదు షూటింగ్ టైమ్‌లో ఇలాంటివన్నీ కామనే కదా అని నేను ఆయనతో అన్నాను' అని ఆనాటి సంగతులని గుర్తుచేసుకుంది ఇషా కొప్పికర్.

తెలుగులో ' వైఫ్ ఆఫ్ వి. వరప్రసాద్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఇషా కొప్పికర్.. రెండో సినిమాకే నాగార్జునతో ఛాన్స్ కొట్టేసింది.

అయితే ఆ రెండు సినిమాలు ఫ్లాప్ కావడంతో తెలుగులో అవకాశాలు రాలేదు. అయినప్పటికీ హిందీ, తమిళ భాషల్లో అనేక సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. మళ్లీ చానాళ్లకు 2017లో నిఖిల్, రీతూవర్మ జంటగా వచ్చిన 'కేశవ'లో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించింది. సుమారు 80కి పైగా సినిమాలు చేసిన ఇషా.. వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ సందడి చేస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,